తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
09 ఆగష్టు 2025
పేజీలు : 8



# అన్నాచెల్లెల్ల ప్రేమకు ప్రతిరూపం



## 'రక్షా' బంధం

**రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. కొంతకాలం క్రితం వరకూ ఉత్తర, పశ్చిమ భారతదేశాలలో ఈ పండుగను చాలా వైభవంగా జరుపుకునేవారు. ఇప్పుడు దేశమంతా జరుపుతున్నారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహొత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహొన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. అది చాలా ఉత్సాహంతో జరుపుకుంటూరు.**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
పూర్వం దేవతలకు, రాక్షసులకు జరిగిన ఒక యుద్ధంలో రాక్షసుల ధాటికి దేవతలు తట్టుకోలేకపోయారు. అప్పుడు తన భర్త అయిన దేవేంద్రుడు గెలవాలన్న గట్టి కోరికతో ఇంద్రుని భార్య అయిన శచీదేవి, ఇంద్రునికి రక్ష కట్టింది. ఆమె కట్టిన 'రక్ష' మహిమ చేత ఇంద్రుడు రాక్షసులపై విజయం సాధించాడు. అందువల్ల శ్రావణ పౌర్ణిమ 'రక్షా పూర్ణిమ'గా ప్రసిద్ధి గాంచిందని ధర్మరాజుకు శ్రీ కృష్ణుడు చెప్పినట్టుగా భవిష్యోత్తర పురాణంలో కనిపిస్తుంది.

**రాఖీపౌర్ణమి చరిత్ర: ద్రౌపది -శ్రీకృష్ణుని బంధం**
ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుడి కి అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడి ని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు.

**హయగ్రీవావతారం**
శ్రీ మహావిష్ణువు విజయగాథా పరంపరలలో హయగ్రీవావతారంలో జరిగిన విజయం కూడా విశేషంగా చెబుతారు. పూర్వం ఓసారి హయగ్రీవుడు అనే ఓ రాక్షసుడు దేవిని గురించి తీవ్రంగా తపస్సు చేశాడు. ఆ తపస్సుకు మెచ్చిన దేవి వరం కోరుకొమ్మన్నప్పుడు తనకు మరణం లేకుండా చూడమన్నాడు. అయితే అది ఆమె సాధ్యపడదని చెప్పినప్పుడు హయగ్రీవం (గుర్రపు తల) ఉన్నవాడి చేతిలో మాత్రమే తనకు మరణం వచ్చేలా అనుగ్రహించమన్నాడు. ఆమె ఆ రాక్షసుడిని అనుగ్రహించి అంతర్ధానమైంది.
ఆ వరంతో ఆ రాక్షసుడు దేవతలను ముప్పతిప్పలు పెడుతుండేవాడు. విష్ణుమూర్తి ఆ రాక్షసుడిని యుద్ధంలో నిరంతరం ఎదిరిస్తున్నా ఫలితం లేకపోయింది. చివరకు శివుడు ఓ ఉపాయాన్ని పన్నాడు. శ్రీ మహావిష్ణువు ధనుస్సుకు బాణాన్ని సంధించి ఉంచి విపరీతమైన అలసట కలిగి అగ్రభాగాన వాలి నిద్రపోయాడు. ఆయనను నిద్రలేపటానికి దేవతలెవరికీ ధైర్యం చాలలేదు. అయితే ఆ దేవతలంతా ఓ ఆలోచనకు వచ్చి వమ్రి అనే ఓ కీటకాన్ని పంపి ధనుస్సుకున్న అల్లెతాడును కొరకమని చెప్పారు. అలా చేస్తే తాడు వదులై విల్లు కదలి విష్ణువుకు మెలకువ వస్తుందన్నది వారి ఆలోచన. అయితే ఆ పురుగు తాడును కొరకగానే దేవతలు ఊహించని విధంగా వింటికి ఉన్న బాణం విష్ణువు మెడకు తగిలి ఆ దెబ్బకు విష్ణువు తల ఎటో ఎగిరి వెళ్ళింది. దేవతలు అంతటా వెదికారు కానీ ఆ తల కనిపించలేదు. బ్రహ్మదేవుడు వెంటనే దేవిని గురించి తపస్సు చేశాడు. అప్పుడామె ప్రత్యక్షమై ఒక గుర్రపు తలను తెచ్చి విష్ణుమూర్తి శరీరానికి అతికించమని చెప్పింది. దేవతలు అలాగే చేశారు. ఆ హయగ్రీవం అతికిన మిగతా 3లో



## మూసి నది పరీవాహక ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్పీ నరసింహా

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
వర్షాకాలం సందర్భంగా ప్రాజెక్టులు, వంతెనల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉన్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు.శుక్రవారం సూర్యాపేట మండల పరిధిలో మూసి నది ప్రవాహంను పరిశీలించారు.భీమారం గ్రామం వద్ద వంతెనను పరిశీలించారు.పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిగతా 2లో

### వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న

# రేషన్ బియ్యం పట్టివేత

**30 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**పోలీసుల అదుపులో రేషన్ బియ్యం తండా చేస్తున్న ఆరుగురు నిందితులు**

**మిర్యాలగూడ, ఆగస్టు 8 (జనం సాక్షి)**
రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా సర్కారు ఎన్ని చర్యలు తీసుకుంటుందో తమ దందా కొనసాగించ డానికి బియ్యం మాఫియా అంతకన్నా ఎక్కువ ప్రయత్నాలు చేస్తోంది. ఎప్పటికప్పుడు కొత్తదారులు వెతుకుతూ దర్జాగా అక్రమ దందా సాగిస్తోంది. తాజాగా అధికారుల కళ్ళు కప్పేందుకురేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి సరిహద్దులు దాటిస్తూ సొమ్ము చేసుకుంటుంది. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ముఠాను నల్గొండ జిల్లా వాడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు వాడపల్లిలోని ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తలఖీ చేస్తున్న సిబ్బందికి లారీ నెంబర్ GJ 03CU 5312 తారసపడగా దానిని తనిఖీ చేయడంతో అందులో 300 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందిన కొమ్మలపాటి శ్రీనివాస్, పత్తిపాడు ఒట్టిచెరుకూరు మండలం చామలముడి గ్రామానికి చెందిన వెంకట సుబ్బారావుతో కలిసి పద్మజ రైస్ ట్రేడర్స్ గుమస్తాగా పని చేస్తూ అప్పి ఆటో నడుపుకుంటూ పిడిఎస్ కు సంబంధించిన అన్ని విషయాలను





# వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

లావాదేవీలు తెలుసుకొని పద్మజ రైస్ ట్రేడర్స్ మెలోని లీజుకు తీసుకొని మిల్లు ఓనర్ వెంకట సుబ్బారావు ఆదేశాలతో వట్టిచెరుకూరు నల్లపాడు లాలాపేట కాకాని పత్తిపాడుకు గ్రామాలలో మరియు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కిలో 11 రూపాయల చొప్పున ప్రజా పంపిణీ బియ్యాన్ని కొనుగోలు చేసి వాటిని టాటా ఏసీ అప్పి ఆటోలలో పద్మజ రైస్ మిల్ కు తరలిస్తూ రీసైక్లింగ్ చేసి ఆర్మూర్ ఒరిస్సా గుజరాత్ తమిళనాడు పుదుచ్చేరి కాకినాడ ప్రాంతాల్లో కిలోకు 35 రూపాయల చొప్పున అధిక ధరలకు అమ్మి అక్రమంగా లాభార్జన గావిస్తున్నారు. వారు తమ వ్యాపారం సజావుగా జరగడానికి చెక్ పోస్ట్ ల వద్ద దాటించుటకు మరియు లోడింగ్ పాయింట్ల నుండి అన్లోడ్ పాయింట్ల వరకు ఎవరు ఆపకుండా పిడుగురాళ్లకు చెందిన మహేష్ రెడ్డి అనే పలుకుబడి కలిగిన వ్యక్తికీ నెలకు 3 లక్షల చెల్లించేలా ఒప్పందం కుర్చుకున్నారు . ఈనెల 5వ తేదీన గుజరాత్ కు సుమారు 300 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా వాడపల్లి ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు వాడపల్లి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకున్నారు. నిందితులు ఖమ్మంపాటి శ్రీనివాస్, వెంకట సుబ్బారావు, మహేష్ రెడ్డి, శ్రీనివాస్, డ్రైవర్ మనుబాయి లను అరెస్టు చేయగా మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు డి.ఎస్.పి తెలిపారు. స్వాధీర్ణపరచుకున్న ప్రజా పంపిణీ బియ్యం విలువ సుమారు పది లక్షల 50 వేలు ఉంటుందని తెలిపారు. ఎవరైనా పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడం గాని, అమ్మటం గాని, కొనటం గాని చేసినట్లయితే సహించేది లేదని, ఇట్టి దందాలో ఎవరైనా సరే చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోబడతాయి. మరియు తరచుగా చేసే వారిపై పిడి యాక్ట్ నమోదు చేపడుతుందని అన్నారు. ఈ కేసును చేదించడంలో వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి త్రిపురారం ఎస్సై నరేష్ మరియు వారి సిబ్బందిని అభినందిస్తున్నట్లు తెలిపారు.



## ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** శ్రావణ మాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సంతోషి మాత దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రాలను అమ్మవారికి అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీచక్రంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతోషిమాత ఉద్యాపన వ్రతం నిర్వహించారు.అమ్మవారికి వడిబియ్యం పోశారు. రుద్రహోమం, లలితా హోమం చేశారు. రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సతీమణి పటేల్ లావణ్య దేవాలయంలో జరిగిన వరలక్ష్మీ వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉప కోశాధికారి కొత్తా మల్లికార్జున్, బ్రహ్మయ్య, సోమయ్య, శ్రీశైలం, అశోక్, ప్రకాశరావు, శివప్రసాద్, రవి శంకర్, రాజు,ఉపేందర్, లచ్చయ్య, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మూసి నది పరీవాహక ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్పీ నరసింహ

ప్రజలు అధికారుల సూచనలు పాటించాలని కోరారు.ప్రవహించే నీటిలోకి వెళ్ళవద్దన్నారు.చేపల వేటకు వెళ్లవద్దని, యువత సెల్ఫీలు అంటూ విషాదం చేసుకోవద్దని అన్నారు.సూర్యాపేట రూరల్, పెన పహాడ్ , నేరేడుచర్ల, పాలకవీడు మండల పరిధిలో మూసి పరివాహక ప్రాంతాలు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నట్లు చెప్పారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడం వల్ల కృష్ణా నదిలో నీటి ఉధృతి అధికంగా ఉందని, నాటుపడువలలో వెళ్లవద్దని, నదిలోకి దిగవద్దని పేర్కొన్నారు.అత్యవసర సమయాల్లో పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని, డయల్ 100, జిల్లా స్పెషల్ బ్రాంచ్ నెంబర్ 8712686026 కు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు



**కొండమల్లేపల్లి, ఆగస్టు 8 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్ లో గల రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చారు. రాఖీ పండుగ అనేది సోదరులు సోదరీమణుల మధ్య ప్రేమాను బంధాన్ని తెలియజేస్తుందన్నారు. సోదరీమణులు తమ సోదరుల చెయ్యికి రాఖీ అనే పవిత్రమైన దారాన్ని కట్టి వారి ఆనందం, శ్రేయస్సు కోసము ప్రార్థించడం జరిగిందన్నారు. సోదర సోదరీమణులు ఒకరికొకరు మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి ప్రిన్సిపల్ ఫర్ హిన్ సుల్తానా, బాలయ్య, యశ్వంత్ సుష్మ, శ్రీలత, శైలజ, నాగమణి, కళ్యాణి, విజయలక్ష్మి, నికిత, కీర్తి, ధనమ్మ, ధనలక్ష్మి సరిత, ఎఫ్సిబా, అనంతలక్ష్మి, సంధ్య, సువర్ణ, ఉమా, మాధవి, సుజాత, కావ్య, లలిత, శోభారాణి, సరస్వతి, స్వాతి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ సన్నిధిలో వరలక్ష్మి పూజలు..

### భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

**కనగల్, ఆగస్టు 9 (జనంసాక్షి)** శ్రావణమాసం మూడవ శుక్రవారం శ్రీ వర మహాలక్ష్మి దేవిగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారు భక్తులకు దివ్య దరనం గావించారు. అమ్మవారికి శుక్రవారం ఇష్టమైన రోజు కావడం మహిళలు అమ్మవారి వద్దకు చేరుకొని మొదటగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించిఅనంతరం వరలక్ష్మి పూజలు చేశారు భక్తులు అమ్మవారికి వడి బియ్యం, చీరే, సారే కానుకలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# ఎడతెరిపి లేని వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

❑ ప్రజలు నీటితో ఎలాంటి సాహసం చేయకూడదు ❑ ప్రజలు,రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ కింద, కరెంటు తీగల కింద, నివసించరాదు ❑ పశువులను చెట్ల కింద, కరెంటు పోల్స్ కింద కట్టి వేయకూడదు.. ❑ వాగులు , వర్రెలు, ఎక్కువ గా ప్రవహించే సమయంలో వాగులు దాటకూడదు ❑ దేవరకొండ ఆర్డీవో ఎస్. రమణ రెడ్డి






**దేవరకొండ,ఆగష్టు 08(జనంసాక్షి)** నల్లగొండ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,దేవరకొండ డివిజన్ స్థాయిలోని అన్నీ మండలముల రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైనచోట సహాయ సహకారాలు అందించాలని ఆర్డీవో ఎస్ రమణారెడ్డి సూచించారు. మరో రెండు రోజులపాటు వర్షాలు కురియనున్న దృష్ట్యా దేవరకొండ డివిజన్ పరిదిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.మట్టి మిద్దెలు, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉండకూడదని,డివిజన్ పరిధిలోని మున్సిపల్ మరియు మండల స్థాయి అధికారులకు సమాచారం తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు.అక్కంపల్లి, నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ ప్రాంతాల వారు నీటిలోకి ఎవరు వెళ్లొద్దని, పశువులను సైతం నీటిలోకి తీసుకెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు.ఈత కొట్టేందుకు యువత ప్రాజెక్టుల వద్ద నీటిలోకి వెళ్ళవద్దని, మత్స్యకారులు చేపలు పట్టేందుకు నీళ్లలోకి వెళ్ళవద్దని అన్నారు.పిల్లలు, పెద్దలు నీటి ప్రాంతాల వద్ద సెల్ఫీలు దిగేవారు అప్రమత్తంగా ఉండాలని కోరారు.వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల కు షార్ట్ సర్క్యూట్ వచ్చేందుకు అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా మనుషులు, పశువులు వెళ్లొద్దని పేర్కొన్నారు.దేవరకొండ డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుటకు సూచనలు జారీ చేశారని అన్నారు. విద్యుత్ అధికారులు ఎక్కడైనా షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉన్న వాటిని గుర్తించి ముందే తొలగించాలని కోరారు. వర్షం, గాలుల కారణంగా ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపోయిన, స్తంభాలు ఒరిగిపోయిన తక్షణమే సరి చేయాలని,మున్సిపల్ ప్రాంతాలు, గ్రామాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.మున్సిపాలిటీలు, గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని,కల్వర్టులు, రోడ్లు పొంగిపొర్లుతున్నట్లయితే వాటిని దాటే సాహసం ఎవరు చేయొద్దని అన్నారు.వర్షాల కారణంగా సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు తక్షణ చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,అవసరమైన మందులు, మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైనచోట సహాయక చర్యలను చేపట్టాలని కోరారు.డివిజన్ పరిధిలోని మండల, గ్రామస్థాయి అధికారులు అందరూ జిల్లా యంత్రంగానికి అందుబాటులో ఉండి,దేవరకొండ డివిజన్ పరిధిలోని ప్రజలకు ఏమైనా అత్యవసర సహాయం అవసరం వున్నచో సహాయక చర్యలను చేపట్టుటకు గాను రెవెన్యూ డివిజన్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి (24) గంటలు అందుబాటులో ఉంచామని అన్నారు.వాగులు ఉప్పొంగి ,చెరువు కట్టలు తెగి, మరియు చెట్లు పడిపోయిన,కరెంటు స్తంభాలు కూలిపోయిన, శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూలిపోయిన, వెంటనే పోలీసువారికి మరియు అందుబాటులో ఉన్న సంబంధిత అధికారులకు లేదా 8179199255 ఈ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# అన్నాచెల్లెల్ల ప్రేమకు ప్రతినూపం.. రక్షాబంధన్

విష్ణుమూర్తిలో మళ్ళీ జీవం వచ్చి లేచాడు. ఆ లేచిన రోజే శ్రావణ పూర్ణిమ. ఆ తర్వాత హయగ్రీవుడుగా మారిన విష్ణుమూర్తి రాక్షసుడిని సులభంగా జయించాడు. దేవీ శక్తి మహిమను, శ్రీ మహావిష్ణు తత్వాన్ని ఈ కథ తెలియచెప్తుంది. అందుకే శ్రావణ పూర్ణిమ నాడు హయగ్రీవ జయంతి కూడా జరపడం కనిపిస్తుంది.

**బలి చక్రవర్తి, లక్ష్మీ దేవి**

రాక్షసుల రాజు మహాబలి తన భక్తితో విష్ణువును మెప్పించి తన రాజ్య రక్షణా భారం విష్ణువుపై పెడతాడు. దానితో విష్ణువు బలి రాజ్యంలోనే ఉండిపోవలసి వస్తుంది. అపుడు విష్ణవు భార్య అయిన లక్ష్మీ దేవి ఒక బ్రాహ్మణ స్త్రీ రూపంలో బలి వద్దకు వచ్చి శ్రావణ పూర్ణిమ రోజున బలి చేతికి రాఖీ కట్టి నేను నీ సోదరి సమానురాలను అంటుంది. సోదరిగా తన కోరిక మేరకు విష్ణువును వదలివేయమంటుంది. ఆమె కట్టిన రాఖీ చర్యకు మెచ్చిన బలి శ్రీ మహావిష్ణువును ఆమెతో పాటు శ్రీ మహా విష్ణువును కూడా వైకుంఠానికి పంపేస్తాడు.

**యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః**
**తేన త్వామభి బధ్నామి రక్షమాచల మాచల**

పై శ్లోకాన్నిపఠిస్తూ భార్య–భర్తకు సోదరి–సోదరునకు యుద్ధానికి వెళ్లే వీరునకు విజయ ప్రాప్తి కోసం ఈ రక్షాబంధనను కడతారు. శ్రీ మహావిష్ణువు శక్తిచే మహాబలుడు అయిన బలిచక్రవర్తిని బంధించినట్లుగా, ఓ రక్షాబంధనమా ! నీవు చలించక వీనికి రక్షణ కల్పించుము అని పై శ్లోకం అర్ధం. దీనిలో రక్షాబంధనం అంటే సాక్షాత్తూ శ్రీ మహావిష్ణు శక్తేనని తెలియచెప్పే భావం ఇమిడి ఉంది. రాఖీ/రక్ష కట్టడం వలన కట్టినవారికి, కట్టించుకున్నవారికి రక్ష కలుగుతుంది. రాఖీ కట్టినందుకు బదులుగా సోదరుడు సోదరికి పసుపుకుంకుమలు, సారె ఇచ్చి ఆశీర్వదించాలి.

ఉపనయనం చేసుకున్న వారు శ్రావణ పూర్ణిమ రోజున, పాత యజ్ఞోపవీతాన్ని(జంధ్యాన్ని) విసర్జించి, కొత్తది ధరిస్తారు. అందువల్ల ఇది జంధ్యాల పూర్ణిమగా ప్రసిద్ధి చెందింది. ఇదే రోజున కొత్తగా ఉపనయనం అయినవారికి ఉపాకర్మ నిర్వహిస్తారు. దీనితో పిల్లవానికి వేదం చదివే అర్హత వస్తుంది.

ఈ రోజే హయగ్రీవజయంతి. శ్రీ మహావిష్ణువు విద్యాప్రదాత అయిన శ్రీ హయగ్రీవస్వామిగా దర్శనమిచ్చేది ఈ రోజునే. హయగ్రీవ ధ్యానంతో సర్వ విద్యలు లభిస్తాయి. జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతుంది. ఓం శ్రీ హయగ్రీవాయ నమః అనే మంత్రాన్ని రోజూ జపించడం వలన విద్య యందు ఆసక్తి కలిగి, విద్యల్లో రాణిస్తారు.

# భారత దేశంలో ప్రతి ఇంటి పైన త్రివర్ణ పతాకం ఎగరవేయాలి

**భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో**
**హర్ ఘర్ తిరంగా యాత్ర వర్క్ షాప్**
**జిల్లా కన్వీనర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్**





**భువనగిరి, ఆగష్టు 8 (జనంసాక్షి):** బిజెపి జిల్లా కార్యాలయంలో హర్ ఘూర్ తీరంగా యాత్ర జిల్లా వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి జిల్లా కన్వీనర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవల మహేందర్, విశిష్ట అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ ఉట్కూరు అశోక్ గౌడ్ పాల్గొన్నారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశంలో ప్రతి ఇంటి పైన త్రివర్ణ పతాకం ఎగరవేయాలి మరియు మహనీయుల విగ్రహాలు శుదీకరణ చేసి వారిని గౌరవించుకోవాలి విభజన గాయాల స్మృతి దినం గా ఈ వారం రోజులు పండుగ సంబరాలు చేసుకోవాలి దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలను స్మరించు కోవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరంగా యాత్ర జిల్లా కో కన్వీనర్లు కమిటీ కారి కృష్ణ దయ్యాల కుమారస్వామి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి,మందడి చిత్తరంజన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మండల అధ్యక్షులు మండల కన్వీనర్లు, కో కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



# సద్దల చెరువును పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ పై ఆహ్లాదకర వాతావరణం కొరకు తగిన ఏర్పాట్లు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు.శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సద్దల చెరువు కట్టపై మొక్కలు నాటాలని అన్నారు.మునగాల మండల కేంద్రంలోని శ్రీ నాగార్జున మోడరన్ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 కి సంబందించిన ధాన్యం బకాయిలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి,డిఈ శ్రీనాథ్, ఏఈ సత్యారావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీ.బి రోగులకు న్యూట్రిషన్ కిట్లు అందజేత

**భారతి రంగా ఆర్గనైజేషన్ ఫర్ వెల్ఫేర్ ఆఫ్ సొసైటీ ఆధ్వర్యంలో...**
**ప్రధానమంత్రి టీ.బి ముక్తు భారత్ అభియాన్ లో భాగంగా**

**మర్రిగూడ, ఆగష్టు 08 (జనంసాక్షి)**
టీ.బి రోగులకు న్యూట్రిషన్ కిట్లు అందజేత శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి టీ.బి ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మర్రిగూడ మండలంలోని టీ.బి.పేషెంట్లకు పౌష్టికాహారం న్యూట్రిషన్ కిట్స్ ను ( బ్రౌస్) భారతి రంగా ఆర్గనైజేషన్ ఫర్ వెల్ఫేర్ ఆఫ్ సొసైటీ హైదరాబాద్ వారు డొనేట్ చేసిన న్యూట్రిషన్ కిట్స్ ను మర్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శాలిని టీ.బి పేషెంట్లకు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎస్టిఎస్ సైదులు,టీ.బి నోడల్ సూపర్వైజర్ ప్రేమ్ కుమార్, నర్సింగ్ ఆఫీసర్ సత్య, ఎంపిహెచ్ ఎ, అజయ్ పాల్గొన్నారు.



# ట్రినిటీ హైస్కూల్లో రక్షాబంధన్ వేడుకలు

**చౌటుప్పల్ ఆగస్టు 8(జనంసాక్షి)** మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో ముందస్తుగా శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. స్కూల్లో ఉన్న బాలికలు అందరూ బాలురకు రాఖీ కట్టి సోదర భావం తెలియజేశారు.ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ ,ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అంటే తమ సోదరులకు రాఖీ కట్టి తన ప్రేమాభిమానాలు పంచుతారు అలాగే అన్నా అంటే అమ్మలో మొదటి అక్షరం నాన్నలో చివరి అక్షరము కలిపితే అన్న అవుతుంది అన్న తమకు అమ్మ నాన్న వలె రక్షణగా ఉంటాడని అలాగే తమ అక్కచెల్లలను ఆత్మీయంగా చూసుకుంటారని అన్నారు అలాగే ఈ రాఖీ పండుగ రోజున అక్క చెల్లెలు ఎక్కడ ఉన్నా తన సోదరుని ఇంటికి వచ్చి రాఖీ కడతారు అని అన్నారు రాఖీ పౌర్ణమి అంటేనే అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధం అన్నారు ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారమే సామాజిక సమస్యలకు పరిష్కారం

**నిబద్ధతకు నిలువెత్తు రూపం కొమురన్న జ్ఞాపకాల పుస్తకావిష్కరణ**






**భువనగిరి, ఆగష్టు 8(జనం సాక్షి)**
స్థానిక పెన్షనర్స్ భవనంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు లక్ష్మినర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగింది. డిటీఎఫ్ నాయకుడు , కొమురయ్య జ్ఞాపకాలతో డిటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ముద్రించిన నిబద్ధతకు నిలువెత్తు రూపం - కొమురన్న జ్ఞాపకాలు" పుస్తక ఆవిష్కరణ జరిగింది.కొమురన్న ఉపాధ్యాయుడుగా, దోపిడీ పీడనలు లేని, ఆధిపత్యాలు లేని సమసమాజం కాంక్షించిన అమరుడు నారి కొమురన్న మిత్రులు, సహచరులు, కుటుంబసభ్యులు రాసిన అనుభవాలను పుస్తకంగా తీసుకొచ్చారు. ఈ పుస్తకాన్ని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. సోమయ్య, ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి , రాష్ట్ర కార్యదర్శి ఎస్. భాస్కర్, రాష్ట్ర అకాడమిక్ ఆడిట్ కమిటి సభ్యులు సి ఎచ్. వెంకటేశ్వర్లు, డిటిఎఫ్ నల్లగొండ జిల్లా డిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. వెంకటేశం, పి. వెంకులు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పబ్బతి వెంకటేశ్వర్లు, కె. వేణు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సత్తయ్య , అధ్యాపక జ్వాల పూర్వ సంపాదక వర్గ సభ్యులు శ్రీనివాసాచారి, TG PETA రాష్ట్ర అధ్యక్షులు విజయసాగర్, PETARTS జిల్లా అధ్యక్షులు కృష్ణ మూర్తి యాదాద్రి భువనగిరి జిల్లా T.G అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి NSR BEd కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. వెంకన్న కా? నారి కొమురన్న కూతుళ్ళు, వెన్నెల, అనూష సహచరి కళమ్మ లతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా డిటిఎఫ్ సభ్యులు వివిధ మండలాల బాధ్యులు పాల్గోన్నారు. పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ నారి కొమురయ్య జీవితం భవిష్యత్ తరానికి ఆదర్శ ప్రాయమును కామన్ స్కూల్ విధానాన్ని సాధించడమే కొమురన్నకు ఇచ్చేనివాళి అని తెలిపారు.

# ఘనంగా శ్రావణ శుక్రవారం మహాలక్ష్మి వ్రతాలు





**కారేపల్లి, అగష్టు08(జనంసాక్షి) :** శ్రావణ శుక్రవారం సందర్బంగా కారేపల్లిలో మహాలక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మూడో శుక్రవారం శుభప్రదమనే నమ్మకంతో మహిళలు ఆలయాలతో పాటు, ఇళ్లలోనే శ్రావణమాస ప్రత్యేక పూజలు, వ్రతాలు చేసుకున్నారు. తెల్లవారు జామునుండే అలయాలు, ఇండ్లలో సందడి నెలకొంది.

**మంటీస్సోరిలో రక్షబంధన్**

కారేపల్లి మంటీస్సోరి పాఠశాలలో శుక్రవారం రక్షణబంధన్ నిర్వహించారు. సోదరభావానికి ప్రతిక అయినా రాఖీపై ప్రిన్సిపాల్ మీనిజోజో వివరించారు. అనంతరం బాలురకు, బాలికలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రక్షబంధన్‌తో పాఠశాలలో చిన్నారులు సందడి చేసారు. రాఖీ పండుగతో కారేపల్లిలో రాఖీ దుకాణాలు రద్దీగా మారాయి. బస్టాండ్ సెంటర్‌లో దుకాణాదారులు తమ షాపు ముందు రాఖీల అమ్మకాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోని రకరకాల రాఖీలను అమ్మకాలకు పెట్టారు. ఆడబిడ్డలు తమ సోదరులకురాఖీలు కట్టటానికి ముందస్తుగా రాఖీలను కొనుగోలు చేస్తుండటంతో రాఖీ, స్వీటు దుకాణాలు సందడిగా మారాయి.

# వనమహోత్సవానికి ఏర్పాట్లు

❑ ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్



**కారేపల్లి, అగష్టు 08 (జనంసాక్షి) :** కారేపల్లి మండలంలో వనమహోత్సవానికి ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం గేటుకారేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బీ రోడ్డు ఇరువైపు తుప్పలను తొలగించి మొక్కలు నాటటానికి గుంతలు తవ్వే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్బంగా ఎంపీడీవో మాట్లాడుతూ వనమహోత్సవంలో ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలో మొక్క నాటటానికి ప్రణాళిక సిద్దం చేసినట్లు తెలిపారు. నాటిన మొక్కలు రక్షణకు ఏర్పాట్లు చేయటం జరుగుతుందన్నారు. వనమహోత్సవంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కోటేశ్వరావు, కార్యదర్శి పార్వతి, టీఏ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్

# జన్మదిన వేడుకలు

**పలుచోట్ల అన్నదానం పండ్ల పంపిణీ**

**భువనగిరి,టౌన్ ఆగస్టు 8 (జనంసాక్షి)**

బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకుడు ఆర్ఎస్ కే ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి, శాలువా తో సత్కరించి కార్యకర్తలు, నాయకులు అభిమానులు మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు అభిమానులు కార్యకర్తలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ చోట్ల అన్నదాన కార్యక్రమాలు పండ్ల పంపిణీ కార్యక్రమం చేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ నా జన్మదిన సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఎప్పటికీ నాపై ఇలాంటి ప్రేమ అభిమానులు చూపాలని కోరారు. భవిష్యత్తులో మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేసేందుకు ముందు ఉంటానని సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## గుర్రంపోడు మండలంలోని పలు దేవాలయాల్లో

# ఘనంగా వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమాలు



**గుర్రంపోడు ఆగస్టు 08(జనంసాక్షి)**

శ్రావణ మాసం మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పర్వదినం సందర్భంగా శుక్రవారం గుర్రంపోడు మండలంలోని పలు దేవాలయాలలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గుర్రంపోడు మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారికి విశేష అభిషేకాలు,కుంకుమార్చనలు జరిపి సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు.కొప్పోలు సీతారామచంద్రస్వామి దేవాలయం మరియు బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో భక్తులు పాల్గొని స్వామివారికి,అమ్మవార్లకు విశేషాభిషేకాలు చేశారు. చామలేడులోని పురాతన ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారి ఉత్సవ మూర్తులకు అభిషేకాలు జరిపి కుంకుమార్చనలు చేశారు.ఈ సందర్భంగా అర్చకులు అన్నేపర్తి శివాజీ శర్మ,మోపోజు కిరణ్ కుమారాచార్యులు మాట్లాడుతూ.. శ్రావణమాసం మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించడం వల్ల దుర్గామాత కృపాకటాక్షాలతో మహిళలకు సిరి సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య యాదవ్,అర్చకులు రవి చైతన్య శర్మ,కొప్పోజు నాగరాజు చారి తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పై ఎలాంటి అపోహలు వద్దు

## అన్నేపర్తి శివాజీ శర్మ.



**గుర్రంపోడు:ఆగస్టు 08(జనంసాక్షి)**

శనివారం రాఖీ పండగ పై సోషల్ మీడియాలో వస్తున్న అపోహలు నమ్మవద్దని రాఖీ పండుగ అంటే అన్న చెల్లెలు అక్క తమ్ముళ్లు మధ్య ప్రేమ ఆప్యాయత అనుబంధం ఎల్లప్పుడూ కొనసాగాలని ఉద్దేశంతో చేసుకునే పండుగ మాత్రమే కాబట్టి దీనిపై ఎటువంటి అపోహలు కానీ ఫలానా సమయం నుండి ఫలానా సమయంలో కట్టుకోవాలని నిబంధనలు గాని ఏమీ లేవు కావున ప్రజలందరూ మీ మీ సమయానుకూలాన్ని బట్టి శనివారం రోజు ఉదయం నుండి ఎప్పుడైనా కట్టుకొనవచ్చును. అన్నేపర్తి శివాజీ శర్మ వైదిక ఆగమ పురోహితులు.

# “మాచన” టుబాకో కంట్రోల్ హీరో..

# అవార్డు ప్రకటించిన సైఫర్

**పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత..**

**మాచన రఘునందన్ జాతీయ స్థాయి అవార్డును ప్రకటన..**



**మర్రిగూడ, ఆగస్టు 7 (జనంసాక్షి)**

చండీగఢ్ కు చెందిన ప్రజారోగ్య అధ్యయన పరిశోధన సంస్థ స్ట్రాటజిక్ ఇన్స్టిట్యూట్ ఫర్ పబ్లిక్ హెల్త్ ఎడ్యుకేషన్ %ఒ% రీసెర్చ్ (సైఫర్) 15 ఏళ్లకు పైగా పొగాకు నియంత్రణ కోసం విశేష కృషి చేస్తున్న దక్షిణ భారత దేశం తరపున తెలంగాణ కు చెందిన నల్గొండ పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ కు అవార్డును ప్రకటించారు.ఈ మేరకు తనకు శుక్రవారం నాడు ఆచార్య రాకేశ్ మహాజన్ ఫోన్ ద్వారా సమాచారం అందించారని మాచన రఘునందన్ వివరించారు. 22 ఏళ్లుగా పొగాకు నియంత్రణ కు అలుపెరుగని కృషి చేస్తున్న తనను “టుబాకో కంట్రోల్ హీరో” అవార్డు కు ఎంపిక చేయటం పట్ల రఘునందన్ హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం నల్గొండ లో ఆయన మాట్లాడుతూ.. ఐదు మంది సభ్యుల బృందం కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి ఈ అవార్డు కు తనను ఎంపిక చేసిందని రఘునందన్ వివరించారు. ఈ అవార్డు గ్రహీత గా తన జీవితం ధన్యం అయ్యిందని రఘునందన్ అన్నారు. ఆగస్టు 15 న “హీరో” అవార్డు ను ప్రకటిస్తారని మాచన రఘునందన్ చెప్పారు.నాగపూర్ కు చెందిన ప్రజారోగ్య నిపుణులు డాక్టర్ వినయ్ హజారే తో పాటు జమ్ము కాశ్మీర్ కు చెందిన డాక్టర్ పర్వీన్ యోగ్ రాజ్, అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) వైద్యులు డాక్టర్ దత్తా తదితరులు ప్రతిష్టాత్మక అవార్డును తనకు ప్రసాదించారని “మాచన” తెలిపారు.ఇదిలా ఉండగా..స్కూళ్లు, కాలేజీల వద్ద పొగాకు ఉత్పత్తుల నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరుతూ..మాచన రఘునందన్ ఇటీవల రాష్ట్రపతి కి లేఖ రాశారు. తదనుగుణంగా రాష్ట్రపతి భవన్ నుంచి ఆయా రాష్ట్రాలకు,కేంద్ర పాలిత ప్రాంతాలకు, గ్రామ పంచాయతీ స్థాయి లో పొగాకు నియంత్రణ కు చిత్త శుద్ధి తో చర్యలు చేపట్టాలని కోరారు,

# ఓట్ల తొలగింపు పై కేంద్రం చర్యలను ఈసీ వ్యతిరేకించాలి : జూలకంటి రంగారెడ్డి

## సిపిఎం ఆధ్వర్యంలో నిరసన




మిర్యాలగూడ, ఆగస్టు 8 (జనంసాక్షి)

బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు పై ఎన్నికల సంఘం కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. కేంద్ర కమిటీ పిలుపుమేరకు సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఎం కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అడ్డదారిన ఓట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. ఎన్డీఏ కూటమికి ఓట్లు వేయని ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల ఓట్లను ఓటర్ జాబితాలోని తొలగించి అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లను తొలగించడం సరైనది కాదన్నారు. పౌరసత్వం పేరిట ఓట్లను తొలగించుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక అడ్డదారులు తొక్కుతుందని ప్రజలందరూ గ్రహించి కేంద్ర ప్రభుత్వ, ఎన్నికల సంఘం చర్యలను వ్యతిరేకించాలని కోరారు. ప్రజాస్వామ్యవాదులు ఇలాంటి చర్యలను ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకుల జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు, గాదె పద్మ, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, రెమీడాల పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, అరుణ, ఊర్మిళ, గోవర్ధనా, దేవయ్య, పిల్లుట్ల సైదులు, అప్పారావు, ఉన్నాం వెంకటేశ్వర్లు, వదూద్, ఆశీర్వాదం, రవి నాయక్, లక్ష్మీనారాయణ, వాడపల్లి రమేష్, పాపిరెడ్డి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**చంద్రుగొండ, ఆగస్టు 7(జనంసాక్షి):** సందర్భంగా మండల వ్యాప్తంగా ఘనంగా వరలక్ష్మీ వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రధానంగా మహిళలు ఇంటి వద్దనే వరలక్ష్మి వ్రతం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామ సమీపంలోని దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శనివారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ప్రధాన సెంటర్లో రాఖీల అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. అన్నదమ్ములు అక్క చెల్లెలు బంధువులు గ్రామాలకు చేరుకునే క్రమంలో గ్రామాలలో సందడి నెలకొంది.



## ఎమ్మెల్యే జారే ఆదేశానుసారం బాధితులను పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు

**చంద్రుగొండ, ఆగస్టు 8 (జనంసాక్షి):** అశ్వరా పేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి చెందిన ఆంగోత్ రమేష్ కిడ్నీ సమస్యలతో హాస్పిటల్‌లో చికిత్స తీసుకుని వచ్చిన సందర్భంగా, మండల కాంగ్రెస్ నాయకులు వెళ్లి పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితి, సమస్యలపై పూర్తి వివరాలు సేకరించి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజిల్ బక్షి, దిశా కమిటీ సభ్యులు బోర్ర సురేష్, అన్నపురెడ్డి మండల సేవాదళ్ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్, గ్రామ శాఖ అధ్యక్షుడు కారం చిట్టిబాబు, కిషన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు ఆగస్టు 08 (జనంసాక్షి)** తోడబుట్టిన అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ పండుగ సందర్భంగా ప్రజలందరికీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతికి, జీవనతాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని పాశం గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనదని తెలిపారు. అన్నా దమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కా చెల్లెళ్లు ఆకాంక్షిస్తారని పాశం గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# ధర్మస్థలి ఘటన సమాజానికి మచ్చ

- దోషులను కఠినంగా శిక్షించాలి
- ఘటనను జాతీయ మహిళా సమాఖ్య తీవ్రంగా ఖండిస్తుంది
- జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి




**హుజూర్ నగర్, ఆగస్టు 8 (జనంసాక్షి):** ధర్మస్థలి ఘటన మానవ సమాజానికి మచ్చ లాంటిదని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. ధర్మస్థలి ఘటనను జాతీయ మహిళా సమాఖ్య ద్వారా తీవ్రంగా ఖండిస్తూ హుజూర్ నగర్ పట్టణంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై దాడులు మానవత్వాన్ని కలిచివేసే ఘటనలు ఇంకా జరగడం శోచనీయం అన్నారు. మహిళల భద్రత కోసం కఠిన చట్టాలు తీసుకురావడం వాటిని కఠినంగా అమలు చేయడం అవసరం అన్నారు. మహిళలను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు. మహిళల గౌరవం భద్రతను తుంగలో తొక్కే కూరమైన ఘటనలు మరలా జరగకుండా ఉండాలంటే, దోషులు ఏ స్థాయి వారైనా వెంటనే విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు మహిళా సమాఖ్య పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకురాళ్లు మునగ సామ్రాజ్యం, లింగమ్మ, శ్రీలత, నాగలక్ష్మి, అరుణ, వీరమ్మ, మంగమ్మ, మల్లమ్మ, మారమ్మ, లక్ష్మి, అరుణ, నరసమ్మ, దుర్గ, రేణుక, సాహితీ, శ్రీలత, వెంకటమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

**బూర్గంపహాడ్ ఆగస్టు 08 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ బత్తులనగర్ గ్రామంలో విద్యుత్ శాఖ ఏఈ గుర్రం ఉపేందర్ ఆధ్వర్యంలో సిబ్బంది నూతన ట్రాన్సాఫార్మర్ ఏర్పాటు చేశారు. గ్రామంలో 96 కుటుంబాలు ఉండటంతో గతంలో ఉన్న ట్రాన్స్ఫుర్మర్ ఓవరు లోడుతో తరచూ లోవోల్టేజీ, ఫీజులు కాలిపోతుండటంతో సమస్యను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యుత్శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సోందె గోవింద్, లైన్మెన్ శ్రీనివాస్, బసవయ్య, సురేష్, ప్రసాద్, లక్ష్మణరావు, వెంకన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి సాధించాలి

దేవరకొండ, ఆగష్టు 08(జనం సాక్షి)
పేదవాడి సొంతింటి కలను సాకారం చేసే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి తీసుకురావాలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ డివో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ పురోగతి తక్కువగా ఉన్నచోట పురోగతిని పెంచాలని ,లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన చెల్లింపులు చేయాలని అన్నారు. ఎల్ 3 నుండి ఎల్ 1 కు పంపించే జాబితాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అర్హులైన వారిని చేర్చాలని చెప్పారు. ఏవైనా సమస్యలుంటే తక్షణమే అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి పూర్తి చేయాలని చెప్పారు. ఎల్ 3 నుండి ఎల్ 1 కు వచ్చే ఇండ్ల లబ్ధిదారుల జాబితా పారదర్శకంగా ఉండాలన్నారు .అలాగే ఇల్లు మంజూరై నిర్మించుకునేందుకు ఆర్థిక స్థోమత లేని వారిని గుర్తించి వారికి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించేందుకుగాను ఏపీఎంల ద్వారా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, మండలాల ఎంపీడీవోలు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు .





## పండుగ సాయన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

**మిర్యాలగూడ, అరెస్ట్ 8 (జనంసాక్షి)** పండుగ సాయన్న ముదిరాజ్ ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఒక సరికొత్త బహుజన రాజ్యం స్థాపించడానికి తీవ్ర ప్రయత్నం చేశాడని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. స్థానిక పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో ఆయన జయంతినీ పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ మహబూబ్ నగర్ జిల్లాలో ఒక సామాన్య ముదిరాజ్ కుటుంబంలో జన్మించాడని అతను మంచి పరాక్రమవంతుడు, బలశాలి అని అన్నారు. అతను ప్రజల పక్షాన నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశాడు. ఆ రోజుల్లో పెత్తందారులు ,దేశ్ ముఖ్, కరణం,పటేల్,భూస్వాములు స్వైర విహారం చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ వారి ఆధిపత్యానికి అడ్డు అదుపు లేకుండా పోతున్న తరుణంలో ఇవన్నీ చూసి సాయన్న ఒక దళాన్ని ఏర్పాటు చేసుకొని సొంతంగా ఆయుధాలు తయారు చేయడం నేర్చుకున్నాడని అటు పిమ్మట ధనవంతులను,భూస్వాములను,సంపన్నుల ఇళ్ల పైన దాడి చేసి గోదాములు పగలగొట్టి ధాన్యం బస్తాలు బయటకు తెచ్చి పేదలకు పంచేవాడని ఆ క్రమంలో పేద ప్రజలకు దేవుడయ్యారని అన్నారు. బడుగు బలహీన వర్గాలు అందరినీ ఏకం చేసి వారిని చైతన్యపరచుటలో విజయం సాధించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో :బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ బాలుర వసతి గృహ వార్డెన్ తరుణ్ కుమార్ సార్, చంటి, గోపీచంద్, సాయి కిరణ్, జానకిరాముడు, కార్తీక్, గణేష్, జీవన్, వాసు, సాయి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసి గూడెలలో జెండా ఎగురవేయాలి

### చంద్రుగొండ ఆదివాసి మండల కమిటీ



**చంద్రుగొండ, ఆగస్టు 8 (జనంసాక్షి):** మండలంలోని ఆదివాసి గూడెలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాల్సిందిగా, ప్రతి గూడెలలో ఆదివాసి జెండాను ఎగరవేయాలని చంద్రుగొండ ఆదివాసి మండల కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ, ఆగస్టు 9న జరిగే ఈ వేడుకలో ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొల్పాలని సూచించారు. మండల కేంద్రంలో కూడా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, ఆదివాసి జెండా ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. మండల కేంద్రానికి అధిక సంఖ్యలో ఆదివాసులు హాజరై, ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల కమిటీ సభ్యులు బొర్రా సురేష్, కుంజా వెంకటేష్, పద్దం వినోద్ పిలుపునిచ్చారు.

# ఘనంగా మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు



**ఖమ్మం, (జనంసాక్షి):** సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన నగర కమిటీ ఆధ్వర్యంలో మహేష్ బాబు 50వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఏసీపీ గణేష్, కూరపాటి ప్రదీప్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్త దానం చేసిన అభిమానులకు ధన్యవాదములు తెలిపారు. జిల్లా అధ్యక్షులు దేవభక్తిని కిషోర్ బాబు మాట్లాడుతూ మహేష్ బాబు మాకు అప్ప చెప్పిన బాధ్యతలు ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నగర కమిటీ, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. నగర అధ్యక్షులు మునగాల బాలు మాట్లాడుతూ మహేష్ బాబు జన్మదినం సందర్భంగా తోట దమయంతి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు చీరాల పంపిణి, మధ్యాహ్నం 12గంటలకు గవర్నమెంట్ హాస్పిటల్ లో అన్నదానం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో నగర కన్వీనర్ పులిపాటి సంపత్ కుమార్ ఉపాధ్యక్షులు బుర్రి మోహన రావు, జిల్లా ఉపాధ్యక్షులు గురుమూర్తి, వెంకన్న, సహాయ కార్యదర్శి గౌతమ్, నంద్యాల నర్సింహారావు, సుధాకర్, యాసం శివ,పాల్గొన్నారు.



# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**ఒక మార్పు - అభివృద్ధికి మలుపు, స్వచ్ఛతకై తొలి అడుగు**

**మున్సిపల్ కమిషనర్ సుదర్శన్**

**దేవరకొండ, ఆగష్టు 08(జనంసాక్షి):** 100 రోజుల ప్రణాళికలో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులకు, వివిధ విభాగాల సిబ్బందికి బొడ్డుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం చేత మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించా లని, వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. వైద్య సిబ్బంది ఆరోగ్యం, పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు. తదనంతరం బి.పి, షుగర్, హిమోగ్లోబిన్, రక్త పరీక్షలు నిర్వహించి,విజయ సూచన మేరకు మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, మున్సిపల్ మేనేజర్ రాకేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్, మెప్మా టీ ఎం సి జగమంతు, హెల్త్ అసిస్టెంట్- లింగయ్య, భవాని, కవిత, మునిసిపల్ సిబ్బంది రవి కుమార్, రమాకాంత్, జవాన్ శరత్, పారిశుద్ధ్య కార్మికులు, వైద్య సిబ్బంది, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపల్లి మందాకినీకి డాక్టరేట్



**కల్లూరు ఆగస్టు 08 (జనంసాక్షి)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కు చెందిన కొత్తపల్లి మందాకిని కి ఉస్మానియా యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో, ప్రొఫెసర్. శ్యామల పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను, డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగినది.కొత్తపల్లి మందాకిని చిన్నప్పటి నుంచి చదువులో చాలా చురుకుగా ఉండేది. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ గవర్నమెంట్ విద్యాలయాల్లో డిస్టింక్షన్ తో కంప్లీట్ చేయడం జరిగినది.తండ్రి కొత్తపల్లి. గోపాలరావు. టి ఎస్ ఆర్ టి సి రిటైర్డ్ డ్రైవర్.తల్లిసుగుణమ్మ గృహిణి. మందాకిని భర్త. అన్వేష్ ములుగు జిల్లా నందు.. సివిల్ కానిస్టేబుల్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా మహిళలు విద్యావంతులైతేనే సమాజం కుటుంబం ఉన్నత స్థితికి చేరుకుంటుంది అని ఆచార్యులు, గ్రామ పెద్దలు బంధుమిత్రులు కొత్తపల్లి మందాకిని అభినందించారు.



# దేదీప్య హైస్కూల్‌లో ఘనంగా రాఖీ పండగ

**భువనగిరి, ఆగస్టు 8 (జనంసాక్షి)** స్థానిక దేదీప్య హైస్కూల్లో సుమారుగా 400 మంది విద్యార్థులతో HAPPY రాఖీ అనే అక్షరమాలను కూర్చారు రాఖీ పండుగ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు రాఖీలు కట్టించి పాఠశాలలో రాఖీ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శేషగిరిరావు మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల బంధం ఈ రాఖీ పండుగ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేషగిరి రావు, డైరెక్టర్ రంగారావు,రూప,రమ్య, శంకర్, వీరు భబిత, నరేష్,వేణు హేమలత, అనీషా, భార్గవి ,ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్మీసాయి మోడ్రన్ ఆసుపత్రి వారి కంటి సేవలను సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ రవి కుమార్..

**మిర్యాలగూడ, ఆగస్టు 8 (జనంసాక్షి)** మిర్యాలగూడ పట్టణంలోని లక్ష్మీ సాయి మోడ్రన్ కంటి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలతో పాటు ఉద్యోగులకు వర్తించే ఈ హెచ్ ఎస్ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు మరియు కంటి ఆపరేషన్ లు చేయడం జరుగుతుందని కంటి సమస్యలకు హైదరాబాద్ ఖమ్మం సుదూర దూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా అన్ని సేవలను ఇక్కడే పొందవచ్చని ఓపి ఫీజు నుండి ప్రతిదీ నగదు రహిత లావాదేవీలు జరుగుచున్నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రవికుమార్ కోరారు .

# విద్యుత్ ప్రమాదాల నివారణ పై గృహ విద్యుత్ వినియోగదారులకు అవగాహన





**కల్లూరు ఆగస్టు 08 (జనంసాక్షి)** కల్లూరు మండల పరిధిలోని యజ్ఞ నారాయణపురం గ్రామంలో విద్యుత్ శాఖ ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు కల్లూరు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గృహ విద్యుత్ వినియోగదారులకు శుక్రవారం విద్యుత్ ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కల్లూరు విద్యుత్ శాఖ అధికారి ఏ వెంకట్ మాట్లాడుతూ గృహ విద్యుత్తు వినియోగదారులు తమ నివాస గృహంలో, ఆరుబయట వస్త్రములు ఎండ పెట్టుకునేందుకు అవసరముల నిమిత్తమై కట్టుకునే దండెములు ఇనుప తీగతో కట్టటం వలన అనుకోని సందర్భాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గృహములోని విద్యుత్ వైరింగ్ తీగలు, ఫాన్లు లేక నీటి మోటర్లు షార్ట్ సర్క్యూట్ అయినప్పుడు వాటినుంచి రిటర్న్ విద్యుత్ సరఫరా జరిగి బట్టలు ఎండవేస్తున్న ఇనుపతీగ ద్వారా షాక్ తగిలి ఎంతోమంది మృత్యువాత పడుతున్నారనిపేర్కొన్నారు.ఇటువంటిసంఘటనలను నివారించుటకు వినియోగదారులకు ప్రజలకు అవగాన కల్పించి ఇనుపతీగ దండెము స్థానంలో ప్లాస్టిక్ లేదానైలాన్ వైరును దండెము గా కట్టుట వలన కలిగే ప్రయోజనములపై క్షేత్రస్థాయిలో స్వయంగా గృహాల వద్దకు చేరుకొని ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య పరిచేందుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో కల్లూరు విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ పి. వెంకట్ , విద్యుత్ శాఖ సిబ్బంది బత్తుల సత్యనారాయణ , యజ్ఞ నారాయణపురం ప్రజలు, గృహ విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఎల్లంకి ఎస్టేట్ ఏరియాలో

# ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహణ

**దుర్వాసన వెదజల్లుతు ప్రమాదకరంగా ఉన్న నేలబావిని పూడ్చివేయాలని అధికారులకు ప్రజల విజ్ఞప్తి**








**కల్లూరు ఆగస్టు 08 (జనంసాక్షి)** కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి. నవ్య కాంత్ ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లంకి ఎస్టేట్ కాలనీ ఏరియాలో ప్రత్యేక వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. గత వారం రోజులుగా కాలనీ సమీపంలో నివాసం ఉంటున్న పలు కుటుంబాలకు చెందిన ప్రజలు వైరల్ ఫీవర్, టైఫాయిడ్ దగ్గు జలుబు , తలనొప్పి వంటి సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. దీంతోప్రభుత్వ ఆసుపత్రికి చెందిన హెల్త్ సూపర్వైజర్ గుండపనేని రామారావు, ఏఎన్ఎం రజిని, హెచ్ ఈ ఓ సత్యనారాయణమూర్తి, తదితరులు వైరల్ జ్వరాలు,టైఫాయిడ్, తలనొప్పి , దగ్గు, జలుబు , వంటి వ్యాధులతో బాధపడుతున్న ప్రజలను, పరీక్షించి మందులు పంపిణీ చేసారు.పలువురికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత శుభ్రత , పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు .కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని, నివాస గృహాల సమీపంలో పాత టైర్లు, కొబ్బరి బోండాలు, చెత్తాచెదారం ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య పరిరక్షణకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. డ్రై డే ఫ్రైడే లో భాగంగా తొలుత కాలనీ సమీపంలోని నేలబావిని పరీక్షించారు. నేల బావిలో పేరుకుపోయిన చెత్తాచెదారం మురుగునీటి నిల్వలతో దుర్వాసన వెదజల్లడంతో చుట్టుపక్కల నివాస గృహస్తులు వ్యాధుల బారిన పడుతున్నారని గుర్తించడం జరిగింది. తాత్కాలికంగా నేల బావిలో పారిశుధ్య నివారణలో భాగంగా ఆయిల్ బాల్స్, దోమల నివారణ మందు, బ్లీచింగ్ క్లోరినేషన్ చేశారు. దుర్వాసన వెదజల్లుతూ ప్రమాదకరంగా ఉన్న నేలబావిని మట్టితో పూడ్చివేయాలని స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి నేలబావిని మట్టితో పూడ్చివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేజర్ గ్రామ పంచాయతీ మాజీవార్డు సభ్యులు, బొల్లం రామారావు, కాలనీవాసులు రేసు శేఖర్,బి గోపాలకృష్ణ,ఆశా వర్కర్ తార, మున్సిపల్ సిబ్బంది రవి యాదవ్, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.